# తోడొకరుంటే... అదే భాగ్యము..!

మనసున మనసై...బ్రతుకున బ్రతుకై...
దుఃఖంలో దివిటీగా... సంతోషంలో సందడిగా...
తోడొకరుంటే... జీవితాంతము..!
అదే భాగ్యము...అదే సౌఖ్యము..!

నీ కంటి చెలమల నుంచి
జాలువారే నిశ్శబ్దపు కన్నీటి
ధారలను సున్నితంగా తుడిచే...
ఆపదల గాలివానలో రక్షణ కవచమై
నిన్ను రక్షించే అభయహస్తం...
తోడొకటుంటే... జీవితాంతము..!
అదే భాగ్యము... అదే సౌఖ్యము..!

నీ బాధలకు కరిగే
కరుణామృత హృదయముంటే...
నీవు చిలకరించే చిరునవ్వుల్ని
సిరిసందలుగా మార్చే ప్రేమమూర్తి
తోడొకరుంటే... జీవితాంతము..!
అదే భాగ్యము... అదే సౌఖ్యము..!

సమస్యల సుడిగుండంలో చిక్కుకుని
తల్లడిల్లే వేళ నీవు ఒంటరివి కాదని...
నీ వెంటే నేనున్నానని... నీకేం కాదని...
నీ భుజం తట్టే... నీకు భరోసా నిచ్చే
నేస్తమొకరుంటే... జీవితాంతము..!
అదే భాగ్యము... అదే సౌఖ్యము..!



నిత్యం నీకు నీడలాంటి ఓ తోడుంటే...
నీ జీవితం ఒక సరిగమల సంగీతమే.!
అది అంతులేని ఆనంద సాగరమే...!
నీ ఇంట అదృష్టదేవత తాండవమే...!

పోలయ్య కూకట్లపల్లి